ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 334 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 12 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

### ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
### అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
### ప్రభుత్వాన్ని నిలదీసేలా బీఆర్ఎస్ సన్నద్ధం



**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం):** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉ న్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల ..మిగతా 2లో



## నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

### అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
### ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
### బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో కేసీఆర్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా ..మిగతా 2లో




## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం):** ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

# పాక్‌లో ప్రయాణికులతో రైలు కిడ్నాప్





### బలూచీ తీవ్రవాదుల దుశ్చర్య
### సైనిక చర్యకు దిగితే ప్రయాణికులను లేపేస్తామని హెచ్చరిక

**లాహోర్, మార్చి 11 (ప్రభాత ఉదయం):** పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ..మిగతా 2లో




## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

### దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
### గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
### కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ములుగు, మార్చి 11 (ప్రభాత ఉదయం):** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి ..మిగతా 2లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

### రోబోలను రంగంలోకి దింపిన అధికారులు



**నాగర్‌కర్నూలు, మార్చి 11 (ప్రభాత ఉదయం):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు ..మిగతా 2లో



## ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

### పిల్లలు ఇద్దరిని చంపి దంపతుల ఉరి
### హైదరాబాద్ హబ్సీగూడలో ఘటన

**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం):** అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి ..మిగతా 2లో



## ఐఎన్‌టియుసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా కోకిల గడ్డ ఫణీంద్ర కుమార్ నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రభాత ఉదయం) ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులుగా కోకిలగడ్డ ఫణింద్ర కుమార్ నియామకమయ్యారు. ఈ నియామక పత్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతారని అన్నారు. ఈ పదవి పద్ధతులు రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరి కి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇంకా మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ భ్రమనే

### కేటిఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జారీ అయినా టీడీఆర్ బాండ్ల మీద పూర్తి స్థాయిలో విచారణ జరపాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రభాత ఉదయం) తెలంగాణలో బి ఆర్ఎస్ పార్టీకి ఇంకా రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ భ్రమే అని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మాట్లాడారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లుడుతూ... ఈ రోజు అనేక పత్రికల్లో వచ్చిన వార్తలు చూసాము కేటిఆర్ మాట్లడుతూ మా నాన్నకెసిఆర్ కి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ఎవ్వరు కూడా ఆవగింజ అంత కూడా పనికిరారు అని, మా నాన్న కెసిఆర్ స్థాయి వేరు అని కేటిఆర్ అన్నారని, అసెంబ్లీ కి వస్తే కాంగ్రెస్ వాళ్ళు అనేక మాటలు మాట్లాడుతున్నారు అని, ఆ మాటలు వినలేకే రాలేక పోతున్న అని కెసిఆర్ అంటున్నారని అన్నారు. అవును కేటిఆర్ వాస్తవమే మీ నాన్న స్థాయి వేరు, కెసిఆర్ లాగా 60 వేల పుస్తకాలు చదివిన వారు ఎవ్వరూలేరు. అధికారంలో ఉంటే అధికారం వెలగబెడదాం, అధికారం లేకపోతే ప్రజలకు దూరంగా ఉండటం కెసిఆర్ నైజం, అధికారంలో ఉన్నపుడు ఆచిత పక్షపాతం అన్నదమ్ములకు, కూతురికి, కొడుకుకి, అల్లుడుకి, సామజిక వర్గంలోని అందరికి పదువులు ఇవ్వడం ఇలాంటి చర్యలు ఎవ్వరు చేయలేదు మీ నాన్న కెసిఆర్ చేసారని అన్నారు. మీ నాన్నకెసిఆర్ కి మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పోటీయే లేదు, ఎందుకంటే మీరు ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఏనాడూ ప్రజల సమస్యలు మీద పోరాటం వీడని వ్యక్తి ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఏనాడూ ప్రజలను వీడని వ్యక్తి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకుని ఫామ్ హౌస్ లో ఉండి ఇవాళ బయటకు వస్త అంటుండు మరి మీరు విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం పడుతుందని, ఏడాది పాటు కనిపించని కెసీఆర్ ఏమొకం పెట్టుకొని బయటకు వస్తడో తెలుస్తదని అన్నారు. భారతీయ జనతా పార్టీ ముసుగులో బారాస పేరు పెట్టుకుని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్తో వస్తే ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో చూద్దాం అని అన్నారు. తెలంగాణలో ఇంకా మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ మూర[illegible]త్వం, రాజకీయ భ్రమనే అన్నారు. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసి భారతీయ జనతా పార్టీ ముసుగులో భారత రాష్ట్ర సమితి అని పెట్టుకున్నారు. ఆయన ఏం చేస్తారో అని మేము వెయిట్ చేస్తున్నాం. ఇంకా మిమ్మల్ని భరించడానికి తెలంగాణ ప్రజలు ఎవ్వరు సిద్ధంగా లేరని కెసిఆర్ బయటకు వచ్చినాక తెలుస్తది, వాళ్ల, వీళ్లను బతిమిలాడుకొని పార్టీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. బిజెపి ఆటలో మీరు ఎట్లా కీలుబొమ్మగా మారారో అంతా తెలుసు అని పామ్ హౌస్ నుండి బయటకు వస్తే ఎట్లా ఉంటదో మేము చూస్తాం అని అన్నారు.



## 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి

### బిజెపి అసెంబ్లీ కో- కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్

కొత్తకోట, మార్చి 11(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని దేవరకద్ర అసెంబ్లీ కో కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్ డిమాండ్ చేశారు.మంగళవారం కొత్తకోట పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ... 2023 సంవత్సరం లో కేంద్ర ప్రభుత్వం 15 ఫైనాన్స్ నిధుల క్రింద కొత్తకోట లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కొరకు 5 కోట్ల 75 లక్షల రూపాయలను మంజూరు చేసిందని అట్టి పనులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శంకుస్థాపన చేశారని అట్టి పనులను నిర్మాణం చేయకుండా గత బీఆర్ ఎస్ ప్రభుత్వం,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నేతలు బిజెపి ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తప్ప రాష్ట్రానికి ఏమిచ్చారని ప్రజలకు చెప్పడం లేదన్నారు.మంచినీటి సౌకర్యం కొరకు అమృత్ స్కీం కింద 14 కోట్ల, 90 లక్షల రూపాయలను మంజూరు చేస్తే అట్టి పనులను చేపట్టకుండా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధికి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి,బాలస్వామి, ఆవుల రాఘవేంద్రర్ గౌడ్, పీజీ మహేష్ యాదవ్, రాఘవేందర్ రెడ్డి,బాలకృష్ణ,మద్యమోని వెంకటేష్, రమేష్, నాగరాజు,బుచ్చిరెడ్డి,స్టార్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...



బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.



## పాక్‌లో ప్రయాణికులతో రైలు కిడ్నాప్

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్‌ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఎ÷–గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా–పాకిస్థాన్ ఆర్థిక నడవా బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి...

సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (÷ఃఓ) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

మొదటి పేజీ తరువాయి...

నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.



## నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

మొదటి పేజీ తరువాయి...

వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

## ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి...

భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి.కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని, మధుమేహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్వకుర్తి లో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# నీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు: ఎండీ అశోక్ రెడ్డి





రాజేంద్రనగర్,మార్చి11(ప్రభాత ఉదయం) ఓల్డ్ బాంబే హైవేలోని ముఘల్ రెస్టారెంట్ వద్ద 1500 ఎంఎండయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ కు మరమ్మతులు పూర్తయ్యాయి.జలమండలి అధికారులు నిరంతరాయంగా పనిచేసి అర్ధరాత్రి సమయంలో మరమ్మతులు పూర్తి చేశారు.తెల్లవారుజామున ఆయా రిజర్వాయర్లలోకి నీటి సరఫరా జరగగా,ఉదయం నుంచి మొదటగా ఆన్ లైన్ సప్లై చేశారు.తర్వాత డిస్ట్రిబ్యూషన్ రిజర్వాయర్లకు సరఫరా పునరుద్ధరించారు.ఈ నేపథ్యంలో ఎండీ అశోక్ రెడ్డి హైదర్ నగర్ రిజర్వాయర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...షట్ డౌన్ వల్ల నీటి సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశామని,భారీ పైపు కావడం,30 ఏళ్ల క్రితం నాటి పైపు కాబట్టి పనులు కాస్త ఆలస్యం అయ్యాయన్నారు.అయినా జలమండలి టెక్నికల్ టీమ్ సలహాలు,సూచనలతో వెల్డింగ్ సంబంధించిన యంత్రాలు,పనిముట్లు,నిర్మాణ సామాగ్రిని అప్పటికే సమకూర్చుకుని పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు.పనులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించిన ట్రాన్స్ మిషన్ అధికారులు,సిబ్బందిని ఎండీ ప్రశంసించారు.లీకేజీ వల్ల ప్రభావితమైన వాటిల్లో ఇంకా ఏ ప్రాంతానికైనా నీటి సరఫరా జరగకపోతే ట్యాంకర్ల ద్వారా సప్లై చేయాలని సూచించారు.అనంతరం రిజర్వాయర్ ప్రాంగణంలోని క్వాలిటీ అస్యూరెన్స్ వింగ్ (క్యూఏటీ) ల్యాబ్ ను సందర్శించారు.అక్కడి సిబ్బందితో మాట్లాడి నీటి నాణ్యత పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు.టెస్టింగ్ విధానాల్లో టెక్నాలజీని వాడుకోవాలన్న ఆయన,టెస్టుల ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు.అప్ గ్రేడ్ చేయడానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.తర్వాత అక్కడే ఉన్న స్టాఫ్ కాలేజ్ బిల్డింగ్,ట్రైనింగ్ సెంటర్,లైబ్రరీ,క్లాస్ రూములను పరిశీలించారు.అవసరమైన భవనాలకు రిపర్లే చేయాలన్నారు.తర్వాత ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఎండీ సందర్శించారు.బుకింగ్,పెండెన్సీ సరళిని అడిగి తెలుసుకున్నారు.లీకేజీ ఘటన వల్ల ఈ ప్రాంతంలో 265 ట్రిప్పులు పెండింగ్ లో ఉన్నాయని అధికారులు ఎండీకి తెలుపగా,వాటిని 12 గంటల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు.అవసరమైతే అదనపు సిబ్బందితో రెండు షిఫ్టుల్లోనూ పనిచేయాలని సూచించారు.ఫిల్లింగ్ పాయింట్ వద్ద నీరు వృథాగా పోతుంటే..అవి ఇంకుడు గుంతల్లోకి పంపేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఫిల్లింగ్ పాయింట్ల వద్ద సీసీ ఫ్లోరింగ్ చేయాలని,ప్రత్యేకమైన నిచ్చెన లాంటి ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ,డైరెక్టర్ ఆపరేషన్స్ -2 వీఎల్.ప్రవీణ్ కుమార్,టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్,సీజీఎంలు రవీందర్ రెడ్డి,నారాయణ, జీఎంలు,ఓ అండ్ ఎం,ట్రాన్స్ మిషన్ అధికారులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు చర్యలు..

రాజేంద్రనగర్,మార్చి11(ప్రభాత ఉదయం) పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.విద్య వ్యవస్థ పటిష్టానికి అన్ని విధాలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.మంగళవారం నియోజకవర్గం పరిధిలోని నార్సింగ్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో రూ. 81 లక్షల పీఎంశ్రీ నిధుల ద్వారా నిర్మించిన 6 తరగతి గదులు,రూ.1.43 లక్షల ఏడబ్ల్యూపీ నిధుల ద్వారా నిర్మించిన 11 తరగతి గదులను ఎమ్మెల్యే,రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని,పేద విద్యార్థులందరు విధిగా చదువుకుని ప్రయోజకులుగా ఎదుగాలని ఎమ్మెల్యే కోరారు.ఈ మేరకు తాము అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని వివరించారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ లు,కౌన్సిలర్లు,వార్డు మెంబర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్1లో సత్తాచాటిన గొర్లఖాన్ దొడ్డి యువకుడు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షా ఫలితాలను ప్రకటించింది. ఎన్నో అవాంతరాల తరువాత ఎట్టకేలకు గ్రూప్ 1 ఫలితాలు విడుదలవ్వడంతో.. అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థులు తమ ఫలితాలను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. 563 గ్రూప్ 1 పోస్టులకు పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడించింది. గతేడాది ఆక్టోబర్ లో జరిగిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు 21,093మంది అభ్యర్థుల హాజరయ్యారు. ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో అభ్యర్థుల నుంచి రీకౌంటింగ్ ఆప్షన్లు స్వీకరించి ఆ ప్రక్రియ ముగిశాక 1:2 నిష్పత్తిలో తుది జాబితా వెల్లడించనుంది. గట్టు మండలంలోని గొర్లఖాన్ దొడ్డికి చెందిన రవి కుమార్ గౌడ్.. 458.5 మార్కులు సాధించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, విష్ణు ఐఏఎస్ అకాడమి సహకారంతో మార్కులు సాధించినట్లు తెలిపాడు.




## మహిళలపై హింసను నిలువరిద్దాం

### వారిని ఎదగనిద్దాం.. ప్రోత్సహిద్దాం.. హక్కులను కాపాడుదాం.. రక్షణగా నిలబడుదాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

### మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యాంగా ఉండడం ద్వారా కోరుకున్న రంగంలో చక్కటి అభివృద్ధి సాధించవచ్చు

### కో చైర్ పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం

కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రభాత ఉదయం) మహిళలపై ఇంచను నిర్వహిస్తూ వారిని ప్రోత్సహిద్దామని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ బహుకృత రూపిణి స్త్రీ బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం, మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ... పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆర్యోగనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు, అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు, స్నేహితులు

## ఘనంగా శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

బండ్లగూడ, మార్చి 11(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ ప్రాంతానికి చెందిన లంకల శ్రీధర్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు లంకల శ్రీధర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.



## శివాలయంలోని శివలింగాన్ని కాళ్లతో తొక్కిన వారిని శిక్షించకుంటే సహించేది లేదు

### మత్తు పదార్థాలు సేవించి గుడిలోకి ప్రవేశించారని నిందితులకు వత్తాసు పలుకుతున్న పోలీసులు

### నిందితులను శిక్షించకుండా హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్నారు

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, మార్చి 11 (ప్రభాత ఉదయం) దేవాలయాల మీద దాడులు చేసిన వారిని సహించేది లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ లో ఉన్న శివాలయం లో శివ లింగాన్ని చెప్పు కాళ్లతో తొక్కి హిందు మనోభావాలను, విశ్వాసాన్ని దెబ్బ తిసిన దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం దగ్గర అక్రమ అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్న అలాగే ధర్నాకు పిలుపునిచ్చిన బీజేవైఎం బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసై మతిస్థిమితం లేకుండా దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీస్ అధికారులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న ప్రతి దాడిలో ఒక కుట్ర కోణం కనపడుతున్నా కూడా పోలీసులు మత్తు పదార్థాలు, మతిస్థిమితం లేకుండా అని చెప్తూ నిందితులకు వత్తాసు పలకడం బాధాకరమైన విషయం అన్నారు. శివలింగం మీద చెప్పులతో తొక్కుతూ దొంగతనానికి పాల్పడిన నిందితుల పేర్లను వెంటనే బయటపెట్టాలని అలాగే వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మహేందర్, పున్నారెడ్డి, సంతోష్, శివ, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం) శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు.

## అరుణ తేజ వర్ధన్ రెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్‌లో పాల్గొన్న సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి





ఎంగేజ్మెంట్‌లో పాల్గొన్న నాయకులు

కొత్తకోట, మార్చి 11(ప్రభాత ఉదయం) నగరంలోని నాగోలు లో గల ఎస్ వి యమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నాగోల్ అప్పరాల అయ్యగారి అరుణ తేజ వర్ధన్ రెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో నాయకులు మూలమల్ల బీమ్ రెడ్డి , కాంట్రాక్టర్ కెవిఎన్ రెడ్డి , విజయతేజ వర్ధన్ రెడ్డి , ఎం చక్రగిరి వర్ధన్ రెడ్డి , కొన్నూరు విజయ మనోహర్ రెడ్డి ,ఎం విక్రమ్ సింహారెడ్డి లక్ష్మారెడ్డి , బంధుమిత్రులు పాల్గొన్నారు.



## మణికొండ మున్సిపాలిటీలో శాస్త్ర చికిత్స చేయించుకున్న నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### పార్టీ నాయకులకు అండగా ఉంటామని వ్యాఖ్య
### మున్సిపాలిటీకి వచ్చిన ఎమ్మెల్సీ కవితను గజమాలతో ఆహ్వానించిన పలువురు నాయకులు

మణికొండ,మార్చి 11(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి శ్రమించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.పార్టీ కోసం కష్టపడే వారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని వివరించారు.మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి టౌన్షిప్ రోడ్ నెంబర్ 13లో గల బీఆర్ఎస్ నాయకుడు గట్టు రామచంద్రరావును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితను మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల ఆధ్వర్యంలో కవితను గజమాలతో సన్మానించారు.అనంతరం సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ...పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పనిచేస్తున్నట్లు తెలిపారు.మణికొండ మున్సిపల్ నాయకులు సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారానికి చెరువుతో పనిచేస్తున్నట్లు వివరించారు.అందరూ సమన్వయంతో పనిచేస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని వివరించారు.ప్రజాభిప్రాయ సేకరణతో ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా బీఆర్ఎస్ నాయకులు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించి పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,రూపారెడ్డి,ఉపేందర్నాథ్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య,ఏర్పుల శ్రీకాంత్,సంఘం శ్రీకాంత్,కీర్తిలత గౌడ్,విజయ లక్ష్మి, రాజేంద్రప్రసాద్,యాలాల కిరణ్,షేక్ ఆరిఫ్,కృష్ణ రాజీ,సుమనళిని, భానుచందర్,కందాడ ప్రవీణ్,బుద్ధోల్ బాబు,మహేందర్,కృపాకర్,బొడ్డు శ్రీధర్,శ్రీనివాస్ చారి,శేఖర్,శివ, యుసేన్, తిరుపతి, మోనిష్,ప్రశాంత్, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి,మధు చందన,బిందు,అనూష,అన్ను,సంధ్య,అన్నపూర్ణ,సాగర్,హరి,ప్రసాద్,రాధిక,ప్రియా,జ్యోతిలు పాల్గొన్నారు.




## సీనియర్ జర్నలిస్టులను సన్మానించిన టీయూడబ్ల్యూజే

శంషాబాద్, మార్చ్ 12( ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయులను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బోర్డు మనోహర్. మంచెర్ల శ్రీనివాస్. మేకల దామోదర్ రెడ్డి. సూర్యనారాయణ. ప్రేమ్ కుమార్. ఇంద్రసేన లను జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్ చేతుల మీదుగా పాత్రికేయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టులు మధు కిరణ్. మంచర్ల నర్సింగ్ రావు. వర్కల చందు. శ్రీకాంత్. ఠాకూర్. మహేందర్ గౌడ్. లక్ష్మణ్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళ ఉద్యోగులతో బైక్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళ ఉద్యోగులతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, సమాజంలో మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. బైక్ ర్యాలీని కలెక్టర్ కార్యాలయం నుండి స్థానిక కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అనంతరం మహిళలకు వివిధ రకాల పాటల పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద, డిసిపిఓ నర్సింలు, వివిధ శాఖల మహిళ ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

జర్నలిస్టుల ప్రమాద బీమా కోసం బీమా కంపెనీకి చెక్కు అందజేస్తున్న బి ఆర్ ఎస్ నేత కార్తీక్ రెడ్డి






టి యు డబ్ల్యూ జే రంగారెడ్డి జిల్లా 2వ మహాసభల్లో మాట్లాడుతున్న బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి

జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్







మహాసభల్లో జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర సంఘం అధ్యక్షులు విరహత్ అలీ

### ఐజేయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ

రంగారెడ్డి,మార్చి 11(ప్రభాత ఉదయం) ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అవసరమని ఐజేయు మాజీ జాతీయ అధ్యక్షుడు దేవులపల్లి అమర్,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ,లు అన్నారు.తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వారి జిల్లా ద్వితీయ మహాసభ శంకర్ పల్లి మండలం పొద్దుటూరు ప్రగతి రిసార్ట్ లో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐజెయు మాజీ జాతీయ అధ్యక్షుడు దేవులపల్లి అమర్,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ,భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఐజెయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ...విలువలతో కూడిన జర్నలిజం అవసరం ఉన్నదని ఆయన అన్నారు.నిజాలను ప్రతిబింబించేలా, సమాజాభివృద్ధిని కాంక్షించేలా పత్రికలు ఉండాలన్నారు.జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరి స్తున్న తీరు ఆక్షేపనీయంగా ఉన్నదని ఆయన వివరించారు.జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ...పుట్టగొడుగుల్ల అనేకమంది జర్నలిస్టులమని చెప్పుకొని తిరుగుతూ వ్యవస్థను పలుచన పడేస్తున్నారని ఆయన అన్నారు.ఇట్లాంటి వాటిపై జర్నలిస్టులు దృష్టి కేంద్రీకరించ వలసిన అవసరం ఉన్నదని,ఆయన పిలుపునిచ్చారు.భారత రాష్ట్ర సమితి స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టులకు అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు.రాబోయే రోజుల్లో అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టితో ఆలోచన చేసేందుకు బాధ్యత తీసుకొని మీకు అండగా నిలబడతానని ఆయన జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జిల్లాలోని జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద బీమా రక్షణకు అవసర పడిన ప్రీమియమును అందజేసిన భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డికి జిల్లా కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్య క్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సంక్షేమానికి కృషి..
### జిల్లా జర్నలిస్టుల తరుపున రూ.5 లక్షల ప్రమాద భీమా రుసుము చెల్లించిన కార్తీక్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రమాద భీమాకు యువ నేత,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి రూ.3 లక్షల చెక్కును అందజేశారు.స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ తరుపున మంగళవారం జరిగిన జిల్లా మహాసభలో ఈ చెక్ ను యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,కోశాధికారి వెంకట్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామనారాయణ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,లను జర్నలిస్ట్ నాయకులు,సభ్యులు అభినందించారు. గతంలోను ఈ విధంగా సహకరించి,పలు నియోజకవర్గ పాత్రికేయులకు ప్లాట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.భవిష్యత్తులోను జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ప్రకటించారు.



## వ్యవసాయ పొలాలను పరిశీలించిన అధికారులు

కేటిదొడ్డి,మార్చి11(ప్రభాత ఉదయం) ర్యాలంపాడు రిజర్వాయర్ 104 ప్యాకేజి కాలువ ద్వారా సాగు చేయు వ్యవసాయ పొలాలకు సాగునీరందడం లేదని గత కొన్ని రోజులుగా ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆయకట్టు ద్వారా సాగు నీరందించాలని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో మంగళవారం కేటిదొడ్డి మండలం కొండాపురం, గువ్వలదిన్నె, తదితర గ్రామాల్లో ఆయకట్టు కింద సాగుచేసిన వరి పంటల రైతులతో సహయ వ్యవసాయ అధికారిణి సంగీత, ఎంఏఓ సాజిద్‌రెహ్మాన్, ఎఈఓ ప్రియాంక పరిశీలించారు. రైతుల సాగు చేసిన పంటల వివరాలు తెలుసుకున్నారు. సకలాంలో నీరందకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలువ ద్వార సాగునీటిని వదిలేలా చర్యలు తీసుకునేలా చర్యలు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వారి వెంటా నీటి పారుదల శాఖ డీఇ, జేఇ, ఆయకట్టు రైతులు పద్మారెడ్డి, గోవింద్, సత్యపాల్,. రంగారెడ్డి, శేఖర్, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.



## బొలెరో వాహనం బోల్తా .. పలువురి కూలీలకు గాయాలు


గద్వాల జిల్లా(అయిజ), మార్చి11(ప్రభాత ఉదయం)కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన సంఘటన మంగళవారం అయిజ మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగ, పలువురికి స్వల్పగాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివరాలిలా ఉన్నాయి. రాజోలి మండలం చిన్న దన్వాడ గ్రామానికి చెందిన 40 మంది కూలీలను మంగళవారం బొలెరా వాహనంలో ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో కూలీ పనులకు తరలించారు. కూలీ పనులు ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో అయిజ మండలం కిష్టాపురం గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు బొలేరో వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగ, పలువురికి స్వల్పగాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కూలీలను తరలిస్తున్న బొలేరో వాహనంలో 40 మంది వరకు కూలీలు ఉన్నట్లు సమాచారం.

## శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం, కమ్యూనిటి నిర్మాణానికి గద్వాల పిల్లిగుండ్ల సమీపంలో 30 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ స్థలం కేటాయించడంతో మంగళవారం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ సేనా సంఘం ఆద్వర్యంలో భూమి పూజ చేసి జేసీబీతో స్థలాన్ని చదును చేపట్టారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్, ఉపాధ్యక్షుడు ఎన్ రవి నాయక్ మాట్లాడుతూ. .. దేశం గ ర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకుడైన శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించడం సంతోషకరమన్నారు. త్వరలోనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయం నిర్మాణానికి భూమి పూజ చేపట్టి, ఆలయ నిర్మాణ పనులు




చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. నరసింహ నాయక్, కోశాధికారి సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## టియుడబ్ల్యూ జే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డికి వీడ్కోలు సన్మానం

శంషాబాద్, మార్చ్ 12( ప్రభాత ఉదయం) సుదీర్ఘకాలం పాటు రంగారెడ్డి జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి పదవి నుండి తప్పుకున్న కె శ్రీకాంత్ రెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకున్న శ్రీకాంత్ రెడ్డిని ప్రభాత ఉదయం ఎడిటర్ మేకల దామోదర్ రెడ్డి. వార్త దినపత్రిక రంగారెడ్డి జిల్లా ప్రతినిధి రఘుపతి శాలువా పూలమాలతో సన్మానించి వేడుకలు పలికారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన అనంతరం రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్పల్లిలోని ప్రగతి రిసార్ట్ లో మంగళ వారం జరిగిన కార్యక్రమంలో ఆయన సన్మానించి వీడ్కోలు పలికారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608